క్లుప్తంగా

బాధ్యతలు చేపట్టిన సింగరేణి డైరెక్టర్(పా)

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్)గా ఎస్వీకే శ్రీనివాస్ బుధవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను వివిధ విభాగాల అధికారులు, ఐఎన్‌టీయూసీ నాయకులు, సింగరేణి సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యేల్ సుధాకర్ ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

టీఆర్‌వీకేఎస్ రీజనల్ సెక్రటరీగా మహబూబ్

పాల్వంచ: టీఆర్‌వీకేఎస్ కేటీపీఎస్ 5, 6 దశల సెక్రటరీగా ఎండీ మహబూబ్ సుభాని నియామకమయ్యారు. గురువారం స్థానిక కార్యాలయంలో జెన్‌కో సెక్రటరీ చారుగుండ్ల రమేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభానీని ఎన్నుకుని, సన్మానించారు. రమేశ్ మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస్, దంచనాల రాంబాబు, ఎస్‌డీ సాధిక్ పాషా, పాశం రవిబాబు, కె.రవికుమార్, తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, పప్పు విజయ్ శంకర్, మహేందర్, పఠాన్ మహ్మద్ ఖాన్, శ్రీను, శేషం రాజు, వెంకట్రావ్, ఎండీ అమీన్, సల్లం పరమేశ్, ధర్మపురి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

పాల్వంచ: ఇటీవల పూణె, ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి బాడ్మింటన్, స్విమ్మింగ్, స్క్వాష్ క్రీడా పోటీల్లో శ్రీ విద్య, నవభారత్, డీఏవీ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 8వ తరగతి చదువుతున్న పి.నామల్ విన్సెంట్, డి.నక్ష్య, పి.రోడా గ్రేస్, బి.గౌతమ్, నూసరత్ తబుస్సుమ్ వివిధ విభాగాల్లో గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ సాధించారు. వీరిని గురువారం కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ రోహిత్ రాజ్, డీఈఓ వెంకటేశ్వరచారి, డీఎస్‌ఓ పరంధామరెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ స్టెల్లా తదితరులు అభినందించారు.

కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా ఎంపికపై హర్షం

చుంచుపల్లి: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రథసారధి, జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు పెద్దల సభలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంతో గురువారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద ఆయన అభిమానులు టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న మేధావికి అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు.మల్లెల రామనాథం, ఎస్కే నబీ సాహెబ్, దేవదానం, వల్లాల భరత్, రాకేష్, అఖిల్ గిల్బర్ట్, ఆహేర్, క్రాంతి, మహేష్, తాజ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు కమిటీ ఎన్నిక

చుంచుపల్లి: మండలంలో హౌసింగ్ బోర్డు ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ఎన్నికలను గురువారం హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించారు. కొత్తగా తెలంగాణ హౌసింగ్ బోర్డు హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా సిరిమల్లె కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చెన్నమరాజు, సెక్రటరీగా మోహన్‌రెడ్డి, బిక్కులాల్, ఉపాధ్యక్షుడిగా జంగల్, ట్రెజరర్‌గా ఏర్పుల సుధాకర్‌ను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా వాసిరెడ్డి మురళీ, ఎంఏ రజాక్, భూక్యా బలరామ్‌లను ఎన్నుకున్నారు.

వ్యాసరచన విజేతలు వీరే

ఇల్లెందు: సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇల్లెందు ఏరియాకు చెందిన అజ్మీర కిషోర్ (కమ్యూనికేషన్ సెల్) మొదటి, జనరల్ మజ్దూర్ సిలబోయిన వేణు (పర్సనల్ విభాగం) ద్వితీయ బహుమతులు సాధించారు. వీరికి గణతంత్ర దినోత్సవ వేడుకలలో జీఎం జాన్‌ఆనంద్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది.

వంద శాతం ఫలితాలు రాబట్టండి

టేకులపల్లి: పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు వచ్చేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు వాల్య అన్నారు. గురువారం గంగారం ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి ఫలితాలు, సిలబస్‌పై ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నామని వాటికి తప్పకుండా హాజరు కావాలన్నారు. సమయపాలన పాటిస్తూ, అన్ని సబ్జెక్టులను అంకితభావంతో చదవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

అంగన్‌వాడీలో కూరగాయల పెంపకం..



కూరగాయల తోటలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్ ఆదెమ్మ

చిన్నారులే జాతి సంపద. రేపటి పౌరులు ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం అంగన్‌వాడీ పాఠశాలల విధి. మంచి ఆహారం అందించాలంటే తాజా నాణ్యమైన కూరగాయలు అవసరం. కానీ ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రసాయనాలతో పండించిన కూరగాయలే అభ్యమవుతున్నాయి. వాటిని ఎప్పుడు కోస్తారో కూడా వినియోగదారులకు తెలియదు. ఇటువంటి పరిస్థితిలో తమ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను సద్వినియోగ చేసుకుంటూ.. పలు రకాల కూరగాయలు పండించి.. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ.. ఆదర్శంగా నిలుస్తోంది మండంలోని మొండితోగు గ్రామపంచాయతీ కేంద్రంలోని అంగన్‌వాడీ పాఠశాల.

- పోషకాహారం అందేలా.. చిన్నారులు ఎదిగేలా..
- చక్కగా ఆరగిస్తున్న చిన్నారులు, బాలింతలు, గర్భిణులు
- ఆదర్శంగా నిలుస్తున్న మొండితోగు అంగన్‌వాడీ కేంద్రం

ఇల్లెందురూరల్: మొండితోగు అంగన్‌వాడీ పాఠశాల చుట్టూ గతేడాది ప్రహరీ నిర్మించారు. పాఠశాల భవనం పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకునేలా అంగన్‌వాడీ టీచర్ నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా ఆవరణలోని ఖాళీ స్థలాన్ని చదును చేసుకొని మొక్కల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దారు. ఈ ఏడాది వర్షాలు కురిసినప్పుడు పలు రకాల కూరగాయల విత్తనాలను తానే స్వయగా కొనుగోలు చేసి నాటారు. టమాటా, వంకాయ, దోసకాయ, బుడంకాయ, ములక్కాయ, ఆకుకూరలు తదితర విత్తనాలను విత్తారు. ప్రతీరోజూ పాఠశాల ముగిసిన వెంటనే అంగన్‌వాడీ టీచర్ సుమారు గంటపాటు మొక్కల సంరక్షణకు కేటాయిస్తూ వచ్చారు. ప్రతీ మొక్కకు సపోర్టు కర్రలను ఏర్పాటు చేశారు. పాఠశాలకు సమీపంలోని చేతపంపు, బావి నుంచి నీటిని మోసుకొచ్చి మొక్కలకు అందిస్తూ వచ్చారు.

గ్రామపంచాయతీ సహకారం..

అంగన్‌వాడీ పాఠశాలలో టీచర్ స్వయం కృషితో పలురకాల కూరగాయల మొక్కలు పెంచడాన్ని గమనించిన గ్రామపంచాయతీ కార్యదర్శి మోజెస్ మొక్కల పెంపకంలో గ్రామపంచాయతీ నుంచి సహకారం అందించారు. వారానికో మారు కొంత సమయం గ్రామపంచాయతీ వర్కర్లు కలుపు తీయడం, చెట్లు ఏపుగా పెరిగేలా కర్రలు కట్టడం, అవసరమైన నీటిని అందించడం వంటి పనులు చేపట్టేవారు. ఇంతేకాకుండా గ్రామపంచాయతీ డంప్‌షెడ్డులో తయారు చేసిన కంపోస్టును కూరగాయల మొక్కలకు అందించి సహకరించారు.

నెలన్నర వ్యవధిలోనే ఫలసాయం...

అంగన్‌వాడీ పాఠశాల ఖాళీ ప్రదేశంలో నాటిన మొక్కలు చక్కగా ఫలసాయం అందించడంతో వాటిని అంగన్‌వాడీ పాఠశాలకు వినియోగించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటడం, చిన్నారులకు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే నిధులు వాటి కొనుగోలుకు సరిపోకపోవడంతో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు చేపట్టిన ప్రత్యామ్నాయ వనరు సత్ఫలితాలనిచ్చింది. ప్రతీరోజు చిన్నారులకు తాజాగా కోసిన కూరగాయలతో చక్కని రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ పాఠశాలకు చిన్నారుల హాజరు సైతం నూరుశాతం ఉంటోంది.

తోడ్పాటు అందితే మరిన్ని చోట్ల..

ఇంటి ఆవరణలో కుటుంబానికి సరిపోయేలా కూరగాయల మొక్కలు పెంచడం ఏ కుటుంబానికైనా కొంత శ్రమతో కూడుకున్న పనే. విత్తనాలు కొనుగోలు చేయడం, క్రమం తప్పకుండా నీటిని అందించడం, ఎరువు వేయడం వంటి పనులు తప్పనిసరి. ఇవన్నీ ఆర్థికంతో కూడుకున్నవే. అంగన్‌వాడీ పాఠశాలలకు నిర్వహణకు కూడా నిధులు అంతంతమాత్రంగా మంజూరవుతున్న పరిస్థితిలో అవకాశం ఉన్నచోట కూడా కొందరు న్యూట్రీ గార్డెన్ ఏర్పాటుకు సాహసించడం లేదు. ప్రస్తుతం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, డంప్‌షెడ్డులు ఉన్నాయి. అక్కడ తయారయ్యే ఎరువును అంగన్‌వాడీ కేంద్రాలకు మళ్లిస్తే కొంతైనా ప్రయోజనం ఉంటుంది. ఇంతేకాకుండా రెండు రోజులకోమారైనా వీధులలో మొక్కలకు నీరందించే సమయంలో అంగన్‌వాడీ పాఠశాలల్లో మొక్కలకు కూడా నీటిని అందిస్తే మొక్కలు ఆరోగ్యకంగా పెరిగేందుకు దోహదపడుతుంది. వీటితోపాటు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యాన శాఖ నుంచి కూరగాయల విత్తనాలను ఉత్సాహవంతులైన అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు అందిస్తే మొండితోగు అంగన్‌వాడీ పాఠశాల మాదిరిగా మిగతా అంగన్‌వాడీ పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లు వెలిసే అవకాశం ఉంది.

రోజుకు రెండు గంటలు కేటాయిస్తాం..



అంగన్‌వాడీ పాఠశాల పనివేళ కంటే గంట ముందే చేరుకొని గంటపాటు, తిరిగి సాయంత్రం మరో గంట మొక్కల సంరక్షణకు సమయం కేటాయిస్తాం. మా ఆకాంక్షకు అనుగుణంగా నాటిన కూరగాయలు విరగకాస్తున్నాయి. వాటిని చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్నాం. చిన్నారుల హాజరు కూడా క్రమంగా పెరిగింది.

– తాటి ఆదెమ్మ, అంగన్‌వాడీ టీచర్, మొండితోగు

సామాజిక బాధ్యతతో..



అంగన్‌వాడీ పాఠశాల ఆవరణలో కూరగాయల మొక్కల పెంపకం చేపట్టారు. మొక్కలకు అవసరమైన నీరు, మొక్కలు చక్కగా ఎదిగేందుకు అవసరమైన ఎరువు అందివడం బాధ్యతగా భావించి గ్రామపంచాతయతీలో తయారైన కంపోస్టు ఎరువును అందిస్తున్నాం. వారానికోసారి నీటిని అందించి అంగన్‌వాడీ పాఠశాలను ప్రోత్సహిస్తున్నాం.

– మోజెస్, కార్యదర్శి, మొండితోగు

ఆదర్శంగా తీర్చిదిద్దారు



మొండితోగు అంగన్‌వాడీ పాఠశాలలో కూరగాయల మొక్కలు పెంచి కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు. అంగన్‌వాడీ టీచర్ స్వశక్తితో శ్రమించి శ్రద్ధగా మొక్కలపై దృష్టి సారించి సఫలీకృతురాలైంది. పండిన కూరగాయలను చిన్నారులకు అందిస్తోంది. అవకావం ఉన్న ప్రతీ అంగన్‌వాడీ పాఠశాలలోనూ కూరగాయలసాగు చేపట్టేలా కృషి చేస్తాం.

– లక్ష్మిప్రసన్న, సీడీపీఓ, ఇల్లెందు ప్రాజెక్టు

క్యాలెండర్లు ఆవిష్కరణ

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం 2014 క్యాలెండర్లను గురువారం జూలూరుపాడులో కార్మికులతో కలిసి ఆయన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో 60 వేల మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. 2021లో పీఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పని చేస్తున్న కార్మికులకు 30 శాతం ఫిట్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ 60ను విడుదల చేసినట్లు చెప్పారు. కానీ దీనిని అమలు చేయకపోవడంతో కార్మికులకు రూ.9,500 తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం కోటిరెడ్డి, ఏజీఎం (ఈఅండ్‌ఎం) శ్రీకాంత్, డీవైపీఎం ములకల శ్రావణ్‌కుమార్, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు రాసూరి శంకర్, గూడెల్లి యాకయ్య, బాషబోయిన రవికుమార్, అనిల్, సాధిక్, జయంత్, శకీల్, పాల్గొన్నారు.

పాల్వంచ: తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ–2024 గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఎన్నెట్ల రామకృష్ణారెడ్డి, భట్టు హరీశ్, సరోత్తమ్ కుమార్, వెంకన్న, ప్రియాంక, రజనీకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

28న పంచాయతీ వర్కర్స్ మహాసభ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

జూలూరుపాడు: 28న ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వనపర్తిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టీపీజీపీడబ్ల్యూయూ(ఇఫ్టూ) జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గోపాల్‌రావు పిలుపునిచ్చారు. గురువారం జూలూరుపాడులో కార్మికులతో కలిసి ఆయన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో 60 వేల మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. 2021లో పీఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పని చేస్తున్న కార్మికులకు 30 శాతం ఫిట్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ 60ను విడుదల చేసినట్లు చెప్పారు. కానీ దీనిని అమలు చేయకపోవడంతో కార్మికులకు రూ.9,500 తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికులను విస్మరించడంతో తగిన బుద్ధి చెప్పారని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు పని భద్రత కల్పించాలని కోరారు. జీపీ కార్మికుల సమస్యల సాధనకై రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బానోత్ ధన్వంతరావు, తంబర్ల లక్ష్మి, హనుమంతరావు, సునీత, గురవమ్మ, వినోద్, రాము, తదితరులు పాల్గొన్నారు.

మేడారానికి బస్ సర్వీసు

ఇల్లెందు: మేడారానికి ఆదివారం నుంచి బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్నట్లు ఇల్లెందు బస్ డిపో మేనేజర్ సంజీవరాణి గురువారం వెల్లడించారు. ఉదయం 7 గంటలకు ఇల్లెందులో బయలుదేరుతుందని, సాయంత్రం 4 గంటలకు మేడారం నుంచి తిరుగు పయనం అవుతుందని తెలిపారు. మ హిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.

పెండింగ్ వేతనాలివ్వండి

టేకులపల్లి: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్‌టీ) పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని బాధిత సీఆర్‌టీ భూక్యా లక్ష్మణ్ నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ఇల్లెందురూరల్: బొజ్జాయిగూడెం గ్రామ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. 21పిట్ ఏరియా కుమ్మరి బస్తీకి చెందిన రాంకుమార్ మౌర్య, రాజకుమారిలకు గాయాలయ్యాయి. స్థానికులు వారిని ఇల్లెందు ఆస్పత్రికి తరలించారు.

పునరుద్ధరించండి

పాల్వంచ: సర్వే నంబర్ 817లో రిజిస్ట్రేషన్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పునరుద్ధరించాలని గురువారం కలెక్టరేట్ వద్ద ఖమ్మం ఎంపీ నామాను టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ముగిసిన కొనుగోళ్లు

పాల్వంచరూరల్: వానాకాలం ప్రభుత్వం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు మండలంలో గురువారంతో ముగిశాయి. సహకార సొసైటీల ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 350మంది రైతుల నుంచి 19,500 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సొసైటీ కార్యదర్శి శ్రీను పేర్కొన్నారు.

శంకుస్థాపన

ఇల్లెందురూరల్: విజయలక్ష్మీనగర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు సర్పంచ్ పూనెం కవిత గురువారం శంకుస్థాపన చేశారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు

కొత్తగూడెంటౌన్: వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఎస్సైగా ఎం.రవికుమార్, త్రీటౌన్ పోలీసు స్టేషన్ ఎస్సైగా పురుషోత్తం గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఎమ్మెల్యేకు వినతి

ఇల్లెందు: సున్నం రాజయ్య నగర్, దేవులపల్లి యాకయ్య నగర్‌లకు చెందిన గుడిశవాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. గురువారం జేకే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.

చర్యలు తీసుకోండి

కొత్తగూడెంఅర్బన్: మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నాయకుడు యెర్రా కామేష్ కోరారు. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజ్‌ను కలిసి గురువారం ఫిర్యాదు చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ: విద్యుత్ కార్మికులకు అందాల్సిన బెనిఫిట్స్ వచ్చేలా చూడాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో యూనియన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ లేబర్ ఎస్.కృష్ణకు వినతిపత్రం సమర్పించారు.

లంబాడీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కుమార్

సుజాతనగర్: లంబాడీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సర్వారం గ్రామానికి చెందిన జర్పుల కుమార్ ఎన్నికయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొర్రా లక్‌పతి నాయక్ సమక్షంలో ఇటీవల హైదరాబాద్‌లో కుమార్‌ను ఎన్నుకున్నారు.

హరితహారం

టేకులపల్లి: హరితహారంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోఆ శాఖ కార్యదర్శి శరత్ ఆదేశాల మేరకు గురువారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మొక్కలు నాటారు. మొక్కల రాజశేఖర్, ఎం.బాలు హెర్బల్ మొక్కలను వితరణ చేశారు.

అడవుల అభివృద్ధికి కృషి



ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న ఎఫ్‌డీఓ కోటేశ్వరరావు

జూలూరుపాడు: అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ) యు.కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఎఫ్‌డీఓ కోటేశ్వరరావు జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధి వినోభానగర్, రాజారావుపేట అటవీ బీట్లలోని మారుజాతి మొక్కల ప్లాంటేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్లాంటేషన్‌లోని మొక్కల సంరక్షణను పరిశీలించారు. రానున్న వేసవి కాలంలో ప్లాంటేషన్లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు ప్లాంటేషన్‌లోకి ప్రవేశించకుండా చూడాలని అటవీ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వన్యప్రాణులు వేటకు గురికాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అటవీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జూలూరుపాడు ఎఫ్ఆర్‌ఓ జి.ప్రసాద్‌రావు, ఎఫ్ఎస్‌ఓ ఎండీ సలీం, ఎఫ్‌బీఓ ఎస్కే రహీమ్ పాల్గొన్నారు.

లైజనింగ్ అధికారిని నియమించాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో బీసీ అసోసియేషన్ లైజనింగ్ అధికారిని నియమించాలని, కొత్తగూడెం ఏరియా బీసీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సకినాల సమ్మయ్య, కూసన వీరభద్రయ్య యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని పీవీకే–5 ఇంక్‌లైన్ మైన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ... సుమారు 50శాతం బీసీ ఉద్యోగులు ఉన్న సింగరేణిలో నేటికీ లైజనింగ్ అధికారి లేకపోవటం విచారకరమని, ప్రమోషన్ పాలసీలో జరుగుతున్న అన్యాయాన్ని నివృత్తి చేసేందుకు సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో బీసీ అసోసియేషన్ లైజనింగ్ ఆఫీసర్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. సంస్థలో ఇతర కులాలకు ఇచ్చిన ప్రియారిటీ బీసీలకు ఇవ్వాలని, లేని పక్షంలో బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి, ఉద్యమిస్తామని హెచ్చరించారు. విజయగిరి శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, మహేష్, కే.ఈశ్వరయ్య, ఎం.రామకృష్ణ, వీరన్న, గోపి, బోరింగ్ శంకర్, ఎస్.ప్రభాకర్, కుర్ర రమేష్, కనకరావు, గోవర్ధన్ పాల్గొన్నారు.

సమర్థవంతంగా పాలన అందించాం..



అధికారులతో పంచాయతీ పాలకవర్గం

ఇల్లెందురూరల్: సర్పంచ్‌గా పదేళ్ల బాధ్యతల్లో తాము సమర్థవంతంగా ప్రజల పరిపాలన అందించామని పోలారం గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సరోజిని అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం సర్వసభ్య సమావేశం గురువారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిధుల మంజూరును బట్టి ప్రధాన రహదారులతోపాటు మరికొని వీధులలోనూ సీసీ రోడ్లు వేశామన్నారు. ఎంపీడీఓ బాలరాజు మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన సర్పంచ్‌గా వాంకుడోత్ సరోజిని నిలుస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ శ్రీరాం కోటయ్య, ఎంపీఓ చిరంజీవి, కార్యదర్శి ఉప్పు దీప్తి, గుమస్తా జటంగి వెంకన్న పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం



జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య, సర్పంచ్ రమేష్

టేకులపల్లి: గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితేనే సమగ్రమైన దేశాభివృద్ధి సాధ్యమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని తావుర్యా తండా పంచాయతీకి గిరిజన సంక్షేమ శాఖ నిధులు రూ.20 లక్షలతో నిర్మితమైన నూతన పంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎమ్మెలే ప్రారంభించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల్లో సమగ్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయల కల్పనకు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని పాలకవర్గం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో మంజూరైన మిగిలిన పంచాయతీ భవనాలు కూడా నాణ్యంగా నిర్మించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖాధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో తావుర్యా తండా సర్పంచ్ తేజావత్ రమేష్, కార్యదర్శి అజయ్, ఎంపీడీఓ కోట వీరబాబు, ఎంపీఓ జక్కుల లక్ష్మి గణేష్ గాంధీ, ఏఈ సలార్, గ్రామ పెద్దలు, పూనెం సురేందర్, పోశాలు, మధురెడ్డి, గణేష్, శంకర్, భద్రు, రెడ్యానాయక్, మంగీలాల్, సర్దార్, కానా తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

జూలూరుపాడు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జూలూరుపాడు సీఐ ఎం.శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పోలీస్‌ల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు సెల్‌ఫోన్ వాడటం, టేప్ రికార్డ్లను అమర్చి పాటలు పెట్టకూడదన్నారు. ఆటో డ్రైవర్లకు విధిగా లైసెన్స్‌లు ఉండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

హైదరాబాద్ తరలివెళ్లిన నాయకులు



హైదరాబాద్ బయలుదేరిన నాయకులు

కొత్తగూడెంరూరల్: రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు సమావేశానికి కొత్తగూడెం నుంచి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు 30 కార్లలో బుధవారం హైదారాబాద్‌కు తరలివెళ్లారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం మండలం, పాల్వంచ, సుజాతనగర్ పలు మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాలలో ప్రయనమయ్యారు. వెళ్లిన వారిలో తూము చౌదరి, ఆళ్ల మురళీ, నాగసీతారాములు, కొత్వాల శ్రీనివాస్‌రావు, ముత్తయ్య, చింతలపుడి రాజశేఖర్, బాగం మోహన్‌రావు, పాల సత్యనారాయణరెడ్డి, బాల ప్రసాద్, ఎండీ రజాక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్స్ డే



పాల్వంచరూరల్: ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ నాగరాజు

జాతీయ ఓటర్స్ డే సందర్భంగా.. ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. నాయకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని చెప్పారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: మాట్లాడుతున్న తహసీల్దార్



సుజాతనగర్: ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు



జూలూరుపాడు: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు